సాక్షి విజయనగరం

ఆదివారం । 10 । మార్చి । 2024



మహిళలు స్వశక్తితో ఎదగాలి

మహిళలు స్వశక్తితో ఎదిగేలా తమను తాము మలచుకోవాలని కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ టీ.వి.కట్టిమణి పిలుపునిచ్చారు. -IIలో



జూనియర్ కళాశాల ఏర్పాటుకు అనుమతులు

-IIలో

తెట్టంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది.

అడ్వంచర్ పార్కులో ఆట పరికరాలు

గుమ్మలక్ష్మీపురం: పర్యాటకాభివృద్ధి పనుల్లో భాగంగా గుమ్మలక్ష్మీపురం మండలం ఎస్.కె.పాడు హెచ్ఎన్‌టీసీలో రూ.1.5 కోట్లతో అడ్వంచర్ పార్కును ముస్తాబు చేస్తున్నారు. చిన్నారుల ఆటవిడుపునకు వీలుగా జారుడు బల్లలు, ఊయలలు, రాట్నం తదితరవి అమర్చుతున్నట్టు భద్రగిరి గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ శాఖ అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

ఉచితంగా విద్యుత్

విజయనగరం టౌన్: భారతదేశంలోని కోటి కుటుంబాల్లో ఉచిత విద్యుత్ కాంతులు నింపేందుకు ప్రధానిమోదీ సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని అందుబాటులోకి తెచ్చారని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు బవిరెడ్డి శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. 300 యూనిట్లు లోపు విద్యుత్ బిల్లులు చెల్లించలేని పేదలను గుర్తించేలా పోస్టుమన్‌లకు అవగాహన కల్పించాలని హెడ్‌పోస్టాఫీస్‌లో పోస్ట్ మాస్టర్‌కు శనివారం విజ్ఞప్తి చేశారు. ఉచిత విద్యుత్ కోసం 2024–2025 బడ్జెట్‌లో రూ.75వేల కోట్లను కేటాయించినట్టు వెల్లడించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుసుమంచి సుబ్బారావు, అశోక్, సుధీర్, జగ్గారావు, కంది సీతారామ్, సోము మహేష్, మజ్జి రాంబాబు, గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

కోడూరుమాత దర్శనంతో పాప పశ్చాత్తాపం



కోడూరుమాత పుణ్యక్షేత్రంలో క్రీస్తు సందేశాన్ని వినిపిస్తున్న ఫాదర్ యుగల్‌కుమార్

బాడంగి: పాపపశ్చాత్తాపానికి వందలాదిమంది క్రైస్తవ భక్తులు బాడంగి మండలంలోని కోడూరుమాతను శనివారం దర్శించుకున్నారు. తొలుత గుమ్మటంలోని మరియమాతను ఆరాధించారు. కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేశారు. కోడూరుమాత చర్చి ఫాదర్ పి.యుగల్‌కుమార్ క్రీస్తు సందేశాన్ని వినిపించారు. సన్మార్గంలో నడవాలని సూచించారు. గత నెల17 నుంచి ఈ నెల 30వ తేదీ వరకు ప్రతిశనివారం ఇక్కడ ప్రార్థనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. నాల్గవ శనివారం పాపపశ్చాత్తాప పాదయాత్రను నిర్వహించారు.

జిల్లా సహకార అధికారిగా రమేష్



విజయనగరం అర్బన్: సహకార శాఖలో డిప్యూటీ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న పిల్లి రమేష్‌కు జిల్లా సహకార అధికారిగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ అగ్రికల్చర్ అండ్ కోఆపరేషన్ శాఖ శనివారం జీఓ జారీచేసింది. ప్రస్తుతం ఆయన ఇన్‌చార్జి జిల్లా సహకార అధికారిగా పనిచేస్తున్నారు. ఇకపై పూర్తి స్థాయిలో బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

ఉప్పొంగిన భక్తి

- శివనామస్మరణతో మారుమోగిన గుంప
- నాగవళి–జంఝావతి నదీ సంగమంలో పుణ్యస్నానాలు




పూజలందుకుంటున్న గుంపసోమేశ్వరుడు

కొమరాడ: నాగావళి–జంఝావతి నదీ సంగమం వద్ద కొలువుదీరిన గుంప సోమేశ్వరుడి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఉమ్మడి విజయనగరం జిల్లా నలుమూలలు నుంచే కాక శ్రీకాకుళం, ఒడిశా ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. శివరాత్రి పర్వదినాన శుక్రవారం నాగావళి నదీ తీరంలోని ఇసుక తిన్నెలపై టెంట్లువేసుకుని జాగరణ చేశారు. శనివారం వేకువజామున నదీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి సోమేశ్వరుడిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. పూజా ఏర్పాట్లను దేవదాయశాఖ ఈఓ ప్రసాద్ పర్యవేక్షించారు.

అక్కచెల్లెమ్మలకు.. స్థిర ఆదాయం

- ప్రభుత్వ సంక్షేమ పథకాలతో మారిన బతుకు చిత్రం
- వివిధ యూనిట్ల ఏర్పాటుతో ఆర్థిక వికాసం
- సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటున్న మహిళలు
- వ్యాపారులుగా 1.01 లక్షల మంది మగువలు
- కిరాణాదుకాణాల ఏర్పాటుకు ఐటీసీ సహకారం
- తక్కువ ధరకే సరుకుల సరఫరా



విజయనగరం అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం 57 నెలలుగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో పొదుపు మహిళల బతుకు చిత్రం అమాంతం మారింది. ప్రభుత్వ పథకాల ఆర్థిక లబ్ధితో వివిధ యూనిట్లు ఏర్పాటు చేశారు. సమర్థవంతంగా నిర్వహిస్తూ.. స్థిర ఆదాయం పొందుతున్నారు. కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నారు. ఇలా ఒకరిద్దరు కాదు.. లక్షకు పైగా పొదుపు సంఘాల మహిళలు వివిధ వ్యాపారాల్లో రాణిస్తున్నారు. వైఎస్సార్ చేయూత, ఆసరా, సున్నావడ్డీ పథకాల కింద అందిన ఆర్థిక సాయంతో పాడి పశువులు, మేకలు, గొర్రెల పెంపకం, కిరాణా దుకాణాలు, పిండిమరలు ఇలా... రకరకాల వ్యాపారాలను ప్రారంభించారు. ఉన్న ఊరు/వార్డులోనే వ్యాపారంలో నిలదొక్కుకుని సొంతకాళ్లపై నిలబడ్డారు. ఆర్థిక స్వావలంబన సాధిస్తూ సంతోషంగా జీవనం సాగిస్తున్నారు.

● మహిళల్లో ఆర్థిక వికాసం...

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పొదుపు సంఘాల మహిళల పరిస్థితి అగమ్యగోచరం. డ్వాక్రా రుణ మాఫీ చేస్తానని చెప్పి 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తీరా గద్దెనెక్కాక ఆ హామీని తుంగలో తొక్కారు. దీంతో ఆ సంఘాలన్నీ అప్పుల్లో కూరుకుపోయాయి. వీరి దుస్థితిని తన ప్రజాసంకల్పయాత్రలో గమనించిన వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి... గత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరిగిన 2019 ఏప్రిల్ 11వ తేదీ నాటికి రాష్ట్రంలో పొదుపు సంఘాల మహిళల పేరిట బ్యాంకుల్లో ఉన్న అప్పును ప్రభుత్వం భరిస్తుందని హామీ ఇచ్చారు. 'వైఎస్సార్ ఆసరా' పథకం పేరుతో నాలుగు విడతల్లో మహిళలు తీసుకున్న పొదుపు రుణాలను వారిఖాతాలకు జమచేశారు. దీంతో జిల్లాలోని 36,475 పొదుపు సంఘాలకు చెందిన 4,04,031 మంది మహిళలు రూ.1006.43 కోట్ల అప్పుల భారం నుంచి బయట పడ్డారు. దీనికి తోడు తీసుకున్న రుణాలకు సున్నావడ్డీ లభించడంతో గ్రామీణ ప్రాంతాల్లో గత 57 నెలల కాలంలో వ్యాపారాలు బాగా పెరిగాయి. టర్నోవర్ పెరిగింది. పేద కుటుంబాల వారు కొత్తగా ఎలాంటి అప్పులు చేయాల్సిన అవసరం లేకుండానే.. ప్రభుత్వ సాయంతో తమ పిల్లలకు ఉన్నత చదువులు చెప్పిస్తున్నారు. చాలా కుటుంబాలు అప్పు తీసుకునే అవసరం లేకుండానే వ్యవసాయ పెట్టుబడులు సమకూర్చుకోగలుగుతున్నారు. జిల్లాలో 4.3 లక్షల మంది మహిళలు పొదుపు సంఘాల్లో సభ్యులుగా కొనసాగుతుండగా... వారిలో సగానికి పైగా అంటే 54 శాతం మంది మహిళలు నెలవారీ సరాసరి స్థిర ఆదాయం రూ.5 వేలకు పైగా సంపాదిస్తున్నారు. ఏడాదికి రూ.60 వేలకు పైబడి అదనపు ఆదాయం చేకూరుతోంది. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఇటీవల దేశ వ్యాప్తంగా పొదుపు సంఘాల మహిళల జీవనోపాధుల స్థితిగతులపై నిర్వహించిన ఓ సర్వేలో ఈ విషయాలు వెలుగుచూశాయి. ఇప్పుడు పొదుపు సంఘాల మహిళలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకే ఆసరాగా నిలిచే స్థాయికి ఎదిగారు. వైఎస్సార్ చేయూత కింద 45–60 ఏళ్ల మధ్య వయసున్న పేద మహిళలకు నాలుగేళ్లలో ప్రభుత్వం అందజేసిన రూ.75వేలు వ్యాపార అభివృద్ధికి దోహదపడ్డాయి.

● ఐటీసీ సహకారంతో కిరాణా దుకాణాలు

మహిళలకు చేయూత రూపంలో అందిస్తున్న ఆర్థిక సహకారానికి వడ్డీలేని రుణాలను జోడించి ఆర్థిక స్వావలంబన కలిగించే ప్రణాళికలను డీఆర్‌డీఏ, మెప్మా చేపడుతోంది. వారి పరిసరాల వినియోగదారులకు అవసరమైన వస్తు విక్రయాలకు మహిళలను ప్రోత్సహిస్తోంది. ఐటీసీ వంటి పెద్ద కంపెనీల సహకారం మహిళలకు అందజేసేలా ఒప్పందం కుదుర్చుకుంది. కిరాణా దుకాణాల నిర్వహణకు అవసరమైన ఆర్థిక సాయాన్ని అందజేస్తోంది.

● 6,044 కిరాణా దుకాణాల ఏర్పాటు

చేయూత పథకం నిధులతో రిటైల్ దుకాణాలు పెట్టుకుంటామని జిల్లా వ్యాప్తంగా 6,044 మంది మహిళలు ఆప్షన్ ఇచ్చారు. వీరిలో కొంతమంది ఇప్పటికే చిన్నచిన్న కిరాణా దుకాణాలు నిర్వహిస్తున్నారు. రిటైల్ దుకాణాల నిర్వహణకు ఉమ్మడి విజయనగరం జిల్లాలోని 42 మండలాలకు చెందిన 68 నిర్వాహకులకు తొలుత డీఆర్‌డీఏ, మెప్మా ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఐటీసీ, తదితర కంపెనీల సరకుల క్రయవిక్రయాలు, వాటి లావాదేవీలపై వారికి అవగాహన కల్పించారు.

సంతోషంగా బతుకుతున్నా..



నా పేరు పొరాది అప్పలనరసమ్మ. గజపతినగరం మండలంలోని పాతబగ్గాం గ్రామం. భర్త సత్యనారాయణ 15 ఏళ్ల కిందట అనారోగ్యంతో చనిపోయారు. కేవలం 30 సెంట్లు భూమి మాత్రమే ఉంది. పోలియా బాధితుడైన కుమారుడు రామును ఎలా చదివించాలన్న బెంగ ఉండేది. టైలరింగ్‌లో ప్రావీణ్యం ఉండంతో చిన్నపాటి దుకాణం పెట్టుకున్నాను. వచ్చిన డబ్బులు జీవనానికి సరిపడేవికావు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దేవిడిలా సీఎం అయ్యారు. ఇద్దరికీ రూ.3 వేలు చొప్పున పింఛన్ అందుతోంది. వైఎస్సార్ రైతు భరోసా కింద ఏటా రూ.13,500 చొప్పున పెట్టుబడి సాయం నా ఖాతాకు జమవుతోంది. బాబు ఇంజినీరింగ్ విద్యకు విద్యాదీవెన పథకం వర్తించింది. చదువు బెంగ తీరింది. ఏటా చేదోడు కింద రూ.10వేలు అందుతోంది. వైఎస్సార్ ఆసరా కింద డ్వాక్రా రుణం మాఫీ అయ్యింది. వైఎస్సార్ చేయూత కింద నాలుగేళ్లుగా రూ.18,750 చొప్పున అందింది. సంతోషంగా బతుకుతున్నాను.

ఆదాయాభివృద్ధి



ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలు మహిళల ఆదాయాభివృద్ధికి సహాయ పడ్డాయి. ఔత్సాహిక వ్యాపారులకు వ్యాపార స్థాయినిబట్టి స్త్రీనిధి రుణాలు మంజూరు చేయిస్తున్నాం. వ్యాపారంలో మహిళలకు సూచనలు అందిస్తున్నాం. జిల్లాలో మోడల్‌గా నిర్వహిస్తున్న దుకాణాలు లాభాలబాటలో ఉన్నాయి. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు.

– ఎ.కళ్యాణ్ చక్రవర్తి, పీడీ, డీఆర్‌డీఏ

స్థిర ఆదాయం పొందుతున్న జిల్లాలోని పొదుపు సంఘాల మహిళాల కుటుంబాలు ఇలా..

వ్యాపారం	కుటుంబాల సంఖ్య
రిటైల్	6,044
టెక్స్‌టైల్స్	1,731
డెయిరీ	32,845
గొర్రెలు, మేకల పెంపకం	8,830
పౌల్ట్రీ	12,169
ఫుడ్ ప్రొడెక్ట్స్	1,377
అగ్రికల్చర్	24,006
ఇతర జీవనోపాధులు	14,137
మొత్తం	1,01,139

కిరాణా దుకాణమే ఆధారం



నా పేరు గిడుతూరి రామలక్ష్మి. ఎల్.కోట మండలంలోని కళ్లేపల్లి. అలేఖ్య పొదుపు సంఘంలో సభ్యురాలిని. ప్రభుత్వం అందించిన వైఎస్సార్ చేయూత సాయంతో ఊరిలోనే కిరణాదుకాణం ఏర్పాటు చేశాను. డీఆర్‌డీఏ, మెప్మా ఆధ్వర్యంలో ఐటీసీ కంపెనీ సరుకులు నేరుగా తక్కువ ధరకే దుకాణాలకు వేస్తున్నారు. వీటి అమ్మకాలతో ఆదాయం బాగుంది. మహిళల ఆర్థిక సంక్షేమానికి ఈ స్థాయిలో ఏ ప్రభుత్వమూ ఆలోచించలేదు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కొత్తకొత్త ఆలోచనలతో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు.

పేదలకు పక్కా ఇంటి భాగ్యం

- కార్పొరేషన్ పరిధిలో 1024 మందికి టిడ్కో ఇళ్లు అప్పగింత
- సారిపల్లిలో దశలవారీగా టిడ్కో ఇళ్ల నిర్మాణం
- రూ.1కే ఇల్లు అప్పగించడంతో ఆనందంలో లబ్ధిదారులు

విజయనగరం:

విశాలమైన రోడ్లు.. విద్యుత్, తాగునీటి సదుపాయాలు.. ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మించిన అందమైన టిడ్కో ఇళ్లను చూసి లబ్ధిదారులు మురిసిపోయారు. ఒక్క రూపాయికే లక్షల రూపాయల విలువైన ఆస్తిని అప్పగించడంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. ఇంటి పత్రాలు, తాళం అందుకున్న వేళ ఆనందంతో మురిసిపోయారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మనసారా కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కృషిని ప్రశంసించారు. సారిపల్లి వద్ద నిర్మాణం పూర్తయిన 1024 ఇళ్లను అప్పగించే కార్యక్రమం శనివారం పండగ వాతావరణంలో సాగింది. లబ్ధిదారులకు కోలగట్ల వీరభద్రస్వామి, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి తదితరులు ఇళ్ల తాళాలు అందజేశారు.



ఇంటి పత్రాల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

పాలనలో తేడాను గమనించండి

గత టీడీపీ ప్రభుత్వం.. ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో తేడాను గమనించాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి లబ్ధిదారులను కోరారు. గతంలో ఏ పథకం అందాలన్నా జన్మభూమి కమిటీలకు లంచం ఇవ్వాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడు లక్షలాది రూపాయలు విలువచేసే ఇళ్లు అప్పగించామని, ఎవరికైనా పైసా లంచం ఇచ్చారా అంటూ లబ్ధిదారులను ప్రశ్నించారు. దీనిపై లబ్ధిదారుల స్పందిస్తూ లేదంటూ చేతులెత్తి చెప్పారు. ప్రభుత్వ పాలన బాగుందని, మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలంటూ నినదించారు. అన్ని మౌలిక సదుపాయాలతో, టైల్స్‌గచ్చులతో కూడిన ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించడం ఆనందంగా ఉందన్నారు.

● 2019 ఎన్నికలకు ముందు 5 రోజులకోసారి విజయనగరం కార్పొరేషన్ పరిధిలో తాగు నీటి సరఫరా చేస్తే.. గడిచిన 4 వేసవి కాలాల్లో రోజువిడిచి రోజు తాగునీరు సరఫరా చేస్తున్నట్టు కోలగట్ల వివరించారు. నగరానికి తాగునీటిని అందించే చంపావతి నదిలో నీటి నిల్వలు అడుగండిపోతే ఆంధ్ర, గడిగెడ్డ రిజర్వాయర్‌ల నుంచి నీరుమళ్లిస్తున్నట్టు వెల్లడించారు. ఏప్రిల్ చివరి నాటికి తోటపల్లి నుంచి నీటిని తెప్పించి నగర ప్రజల దాహార్తిని తీర్చేలా అధికారులతో ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. గతంలో ఇదే నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై, మంత్రి పదవులు అనుభవించిన వారు ఎందుకు ముందుస్తు జాగ్రత్తలు తీసుకోలేకపోయారని కోలగట్ల ప్రశ్నించారు.

● వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో నగరంలో 1800కు పైగా వీధి దీపాలు ఏర్పాటు చేసినట్టు డిప్యూటీస్పీకర్ వివరించారు. చెరువులు, పార్కులు, ప్రధాన రహదారులు, కూడళ్లను అభివృద్ధిచేసి విజయనగరం రూపురేఖలు మార్చుచేశామన్నారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి మహిళా పార్కు విజయనగరంలో నిర్మించి మహిళలకు తగిన ప్రాధాన్యం కల్పించామన్నారు. కరోనా కష్టకాలంలో టీడీపీ నాయకులు, రాజులు బంగ్లాలకు తాళం వేసి కూర్చుంటే.. బాధ్యతగా ఉన్న వ్యక్తులుగా భయాన్ని జయించి రోడ్లపైకి వచ్చి ప్రజలకు అండగా నిలిచామని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న తరుణంలో నిత్యావసరాలను పంపిణీ చేశామన్నారు. ఫలితంగా కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అఖండ మెజార్టీతో ప్రజలు పట్టం కట్టారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో మరో సారి అవకాశం కల్పిస్తే మెరుగైన పాలన సాగించి సమస్యలులేని నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

● లంచగొండి తనం లేని పాలన అందించే ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. 2014 ఎన్నికలకు ముందు 600కు పైగా హామీలు ఇచ్చిన చంద్రబాబు ప్రజలను మోసగించారని, 2019 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి నెరవేర్చిన విషయాన్ని గుర్తించాలన్నారు. సారిపల్లి ప్రాంతంలో టిడ్కో ఇళ్లు పొందిన ప్రతి ఒక్కరూ గృహప్రవేశాలు చేయాలని, స్థానికంగా అవసరమైన అన్ని సదుపాయాలూ కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ శెట్టివీరవెంకట రాజేశ్వరరావు, కార్పొరేషన్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, కార్పొరేటర్లు కంటుభుక్త తవిటరాజు, గాదం మురళి, మారోజు శ్రీనివాసరావు, బి.ఆనంద్, పతివాడ గణపతి, టిడ్కో అధికారులు పాల్గొన్నారు.



మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని చేతులెత్తి చెబుతున్న మహిళలు



సారిపల్లి వద్ద నిర్మించిన టిడ్కో కాలనీ

నేడు మంత్రి బొత్స జిల్లాకు రాక

విజయనగరం అర్బన్: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆదివారం జిల్లాకు రానున్నారు. చీపురుపల్లి, గరివిడి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆదివారం ఉదయం 10.30 గంటలకు చీపురుపల్లి మండలం కర్లాం నుంచి నిమ్మలవలస వరకు నిర్మించనున్న బీటీరోడ్డుకు, 11.30 గంటలకు జి.ములగాం– కోనూరు రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు చీపురుపల్లి 5వ వార్డులో సచివాలయ భవనాన్ని ప్రారంభించిన అనంతరం అక్కడ జరిగే సభలో పాల్గొంటారు. సాయంత్రం 4.30 గంటలకు గరివిడి మండలం ఏనుగువలసలో గ్రామ సచివాలయం భవనాన్ని ప్రారంభిస్తారు. 5.30 గంటలకు కుమరాంలోని సచివాలయం, రైతు భరోసా కేంద్రం భవనాలను, 6.30 గంటలకు పాలవలసలో గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రం, ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తారు.

● 11వ తేదీ ఉదయం 10.30 గంటలకు వీరఘట్టం మండలం కిమ్మి గ్రామం చేరుకొని నాగావళి నదిపై నిర్మించిన వంతెనను జాతికి అంకితం చేస్తారు. అక్కడే గ్రామ సచివాలయం, ఆర్‌బీకే భవనాలను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు వంగర మండలం తలగాంలోని సచివాలయం, ఆర్‌బీకే, వెల్‌నెస్ సెంటర్ భవనాలను ప్రారంభిస్తారు. సాయంత్రం 5 గంటలకు ఎం.సీతారాంపురం చేరుకొని సచివాలయం, ఆర్‌బీకే, వెల్‌నెస్ కేంద్ర భవనాలను ప్రారంభిస్తారు. రాత్రి 7 గంటలకు విజయనగరం చేరుకొని నెహ్రూ పార్క్‌ను ప్రారంభిస్తారు.

క్లుప్తంగా

ఆర్యవైశ్య మహాసభను విజయవంతం చేయండి

గజపతినగరం: ప్రపంచ ఆర్యవైశ్య మహాసభను విజయవంతం చేయాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పూసర్ల పట్టాభి పిలుపునిచ్చారు. ఇదే విషయమై మండల కేంద్రంలోని విలేకరులతో శనివారం మాట్లాడిన ఆయన దత్తిరాజేరు మండలంలోని పెదమానాపురం కల్యాణ మండపంలో ఈ నెల 10వ తేదీన జరగనున్న సభకు ఆర్యవైశ్యులంతా తరలిరావాలన్నారు. బైక్‌లు, కార్ల ద్వారా గజపతినగరం పెట్రోలుబంకు దగ్గరకు చేరుకుని, అక్కడి నుంచి ర్యాలీగా దత్తిరాజేరు మండలంలోని పెదమానాపురం కల్యాణ మండపం చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యుల ఐక్యత, అభివృద్ధి తదితర అంశాలపై చర్చించుకుంటామన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి

- కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ టి.వి.కట్టిమణి


గిరిజన సంప్రదాయ కళాపుస్తకాన్ని జ్ఞాపికగా అందజేస్తున్న వీసీ కట్టిమణి

విజయనగరం అర్బన్: మహిళలు స్వశక్తితో ఎదగాలని, ఆ విధంగా తమను తాము మలచుకోవాలని కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ టి.వి.కట్టిమణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక గిరిజన యూనివర్సిటీలో వసుధైక కుటుంబం అనే అంశంపై నిర్వహించిన సదస్సును ఆయన శనివారం ప్రారంభించి, మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే ధైర్యసాహసాలు అలవర్చుకోవాలని, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార రంగాల్లో ముందడుగు వేసి, పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలని మహిళలకు తెలిపారు. అన్నిరంగాల్లో మహిళల భాగస్వామ్యంతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. ఇదే సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఒడిశాలోని బరంపురం యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ గీతాంజలి దాస్ మాట్లాడుతూ మహిళలకు స్వేచ్ఛ, సమానత్వం, సాధికారత వంటివి పుష్కలంగా లభించినప్పుడే పురుషులతో సమానంగా వారు ఎదగగలుగుతారన్నారు. స్త్రీలపై చూపిస్తున్న వివక్ష, జరుగుతున్న వేధింపులు, లైంగిక దాడులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో భాగంగా గిరిజన విద్యార్థుల సంప్రదాయ కళల ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ఆ తర్వాత కార్యక్రమ ముఖ్య అతిథికి గిరిజన సంప్రదాయ కళా పుస్తకాన్ని జ్ఞాపికగా వీసీ ప్రొఫెసర్ కట్టిమణి అందజేశారు. కార్యక్రమంలో ఉమెన్స్ సెల్ చైర్‌పర్సన్ డాక్టర్ పరికిపండ్ల శ్రీదేవి, డాక్టర్ కుసుమ, డాక్టర్ ప్రేమ చటర్జీ, డాక్టర్ దివ్య కొనికల్, డాక్టర్ లత కల్యంపూడి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలి


మాట్లాడుతున్న ఐసీడీఎస్ డిప్యూటీ డైరెక్టర్ మనోరంజని

విజయనగరం ఫోర్ట్: గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ డిప్యూటీ డైరెక్టర్ మనోరంజని సూచించారు. నగరంలోని బీసీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాలను ఆమె శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు ప్రతిరోజూ పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని, అలా అయితేనే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యవంతంగా పుడతారన్నారు. స్థానికంగా దొరికే మునగ ఆకు కూడా ఆరోగ్యానికి మంచిదేనని, రక్తహీనత కూడా రాదన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఫోర్టిఫైడ్ రైస్‌ను సద్వినియోగం చేసుకోవాలని, కుక్కర్‌లో అన్నం వండుకుని, తినాలన్నారు. గంజి కూడా పారవేయకుండా తాగాలన్నారు. వీటితో పాటు రాగిపిండి, అటుకులు, ఖర్జూరం, వేరుశనగ చెక్కీలు తినాలన్నారు. జంక్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ సాధికారత అధికారిణి బి.శాంతకుమారి మాట్లాడుతూ ఆరు నెలలు నిండిన ప్రతీ బిడ్డకు అదనపు పౌష్టికాహారాన్ని ద్రవ రూపంలో గానీ, గుజ్జు రూపంలో గానీ ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం కూడా తినాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు బి.అనురాధ, జానకి, కార్యకర్తలు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ఏర్పాటుకు అనుమతులు


మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గుర్ల: మండలంలోని తెట్టంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చినట్లు జెడ్పీటీసీ సభ్యుడు శీర అప్పలనాయుడు, వైఎస్సార్ సీపీ నేతలు కె.వి సూర్యనారాయణరాజు, పొట్నూరు సన్యాసినాయుడు తెలిపారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి, మాట్లాడిన వారు తెట్టంగిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటైతే ఆ ప్రాంతానికి చుట్టుపక్కల ఉన్న 14 గ్రామాలకు చెందిన విద్యార్థులకు ఉపయోగకరమన్నారు. కళాశాల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌లకు ధన్యావాదాలు తెలిపారు. సమావేశంలో వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, పార్టీ మండల అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, జేసీఎస్ కన్వీనర్లు బెల్లాన బంగారునాయుడు, కెంగువ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచి

డోర్ నెం. 26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం - 530001,
ఫోన్ : 0891-2537792/82, మొబైల్ : 93245 17291, ఇ-మెయిల్ : ubin0817295@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 (6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తమును రాబట్టుకొనుటకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన / చార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **తేది. 27-03-2024న** "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి, ఋణగ్రహీత / హామీదారులకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ అస్తుల రిజర్వు ధర మరియు బయానా దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం : 27-03-2024, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 ని॥ల అపరిమిత పొడిగింపుతో)

(1) ఋణగ్రహీత పేరు : (1) మెసర్స్ హారిక ఇంజనీర్స్, ప్రొప్రైటర్ శ్రీ కల్లేపల్లి సూర్యప్రకాష్, ఫ్లాట్ నెం.103, మొదటి అంతస్తు, సాయి సుబుధి అపార్ట్‌మెంట్స్, బక్కన్నపాలెం, పి.యమ్.పాలెం, విశాఖపట్నం-530041. (2) శ్రీ కల్లేపల్లి సూర్యప్రకాష్, తండ్రి వెంకటసూకరాజు, ఫ్లాట్ నెం.103, మొదటి అంతస్తు, సాయి సుబుధి అపార్ట్‌మెంట్స్, బక్కన్నపాలెం, పి.యమ్.పాలెం, విశాఖపట్నం-530041. (3) శ్రీ యెల్ల సుబ్బారావు, తండ్రి రాధాకృష్ణ - హామీదారు, ఫ్లాట్ నెం.ఇ-8, సాయిప్రియా గార్డెన్స్, క్రాంతి క్లాసిక్, చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం-530048.

తేది.31-12-2023 నాటికి చెల్లించ వలసిన బకాయి రూ॥ 1,16,45,527.41 పై॥ (అక్షరములా ఒక కోటి పదహారు లక్షల నలభై ఐదు వేల ఐదు వందల ఇరవై ఏడు రూపాయల నలభై ఒక్క పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ ఖర్చు మరియు ఛార్జీలు

స్థిరాస్తి వివరములు : విజయనగరం జిల్లా మరియు నెల్లిమర్ల ఎస్ఆర్ఓ, నెల్లిమర్ల మండలం & నెల్లిమర్ల మున్సిపాలిటీ, జరజాపుపేట, తాజ్‌బాబానగర్ లే అవుట్ లో సర్వే నెంబర్లు 85/21P,96/1P,94/28,94/12P, 96/2P, ఫ్లాట్ నెంబర్లు 374,375,498,420,462, 598,599, 601,597,600 కలిగిన మొత్తం 1086.77 చదరపు గజాల నివాసం స్థలం శ్రీ కల్లేపల్లి సూర్యప్రకాష్ గారికి చెందినది.

స్థిరాస్తి వివరములు :

S. No.	Plot Nos. & extent	East	South	West	North
1	Plot No.374 of 111 Sq.yds	Plot No.375	Layout Road	Plot No.373	Plot No.363
2	Plot No.375 of 116 Sq.yds	Open Site	Layout Road	Plot No.374	Plot No.362
3	Plot No.498 of 102 Sq.yds	Layout Road	Layout Road	Plot No.497	Plot No.483
4	Plot No.420 of 111.11 Sq.yds	Plot No.421	Layout Road	Plot No.419	Plot No.401
5	Plot No.462 of 111.11 Sq.yds	Plot No.463	Layout Road	Plot No.461	Plot No.447
6	Plot No.598 of 140 Sq.yds	Plot No.597	Plot No.599 & 600	Layout Road	Layout Road
7	Plot No.599 of 62.22 Sq.yds	Plot No.600	Layout Road	Layout Road	Plot No.598
8	Plot No.601 of 111.11 Sq.yds	Plot No.602	Layout Road	Plot No.600	Plot No.597
9	Plot No.597 of 111.11 Sq.yds	Plot No.596	Plot No.601	Plot No.598	Layout Road
10	Plot No.600 of 111.11 Sq.yds	Plot No.601	Layout Road	Plot No.599	Plot No.598

రిజర్వుధర : రూ॥ 27,71,000/- (అక్షరములా ఇరవై ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ॥ 2,77,100/- (అక్షరములా రెండు లక్షల డెబ్బై ఏడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే)
బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 30,000/- (అక్షరములా ముప్పై వేల రూపాయలు మాత్రమే)

3బి) విజయనగరం జిల్లా మరియు నెల్లిమర్ల ఎస్ఆర్ఓ, నెల్లిమర్ల మండలం & నెల్లిమర్ల మున్సిపాలిటీ, జరజాపుపేట, తాజ్‌బాబానగర్ లే అవుట్ లో సర్వే నెంబర్లు 96/14P, 96/6P, 96/18P, 96/19P, 96/20P, 96/21P, 96/22P, ఫ్లాట్ నెంబర్లు 465,510,563,564,565,566,581 కలిగిన మొత్తం 838.98 చదరపు గజాల నివాసం స్థలం శ్రీ కల్లేపల్లి సూర్యప్రకాష్ గారికి చెందినది.

S. No.	Plot Nos. & extent	East	South	West	North
1	Plot No.465 of 101.44 Sq.yds	Layout Road	Plot No.482	Plot No.466	Layout Road
2	Plot No.510 of 153.33Sq.yds	Layout Road	Layout Road	Plot No.509	Plot No.499
3	Plot No.563 of 111.11 Sq.yds	Plot No.562	Plot No.566	Plot No.564	Layout Road
4	Plot No.564 of 66.66 Sq.yds	Plot No.563	Plot No.565	Layout Road	Layout Road
5	Plot No.565 of 102.22 Sq.yds	Plot No.566	Layout Road	Layout Road	Plot No.564
6	Plot No.566 of 111.11 Sq.yds	Plot No.567	Layout Road	Plot No.565	Plot No.563
7	Plot No.581 of 193.11 Sq.yds	Plot No.582	Layout Road	Layout Road	Plot No.580

రిజర్వుధర : రూ॥ 21,40,000/- (అక్షరములా ఇరవై ఒక్క లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ॥ 2,14,000/- (అక్షరములా రెండు లక్షల పద్నాలుగు వేల రూపాయలు మాత్రమే)
బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 22,000/- (అక్షరములా ఇరవై రెండు వేల రూపాయలు మాత్రమే)
వేలం సమయం : మ॥ 12గం॥ల నుండి సా॥ 5గం॥ల వరకు సంప్రదించవలసిన బ్రాంచి అధికారి ఫోన్ నెం. : 8950590660

(2) ఋణగ్రహీత పేరు : మెసర్స్ శ్రీ అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్, ప్రొప్రయిటర్ శ్రీ ద్వారంపూడి సాయిష్ రెడ్డి, కుబేర్ మానుఫ్యాక్చరింగ్, ఎస్ నెం. 90/1, 93/1, రాంపురం, పెందుర్తి, విశాఖపట్నం. (2) శ్రీమతి లక్ష్మి భాయి ద్వారంపూడి, భర్త లేటు సత్యనారాయణ రెడ్డి, ఫ్లాట్ నెం. 102, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ సాయి అపార్ట్‌మెంట్, వాయుపుత్ర లేఅవుట్, బక్కన్నపాలెం, మధురవాడ, విశాఖపట్నం.

తేది.30-09-2023 నాటికి చెల్లించ వలసిన బకాయి రూ॥ 1,60,22,833.32 పై॥ (అక్షరములా ఒక కోటి అరవై లక్షల ఇరవై రెండు వేల ఎనిమిది వందల ముప్పై మూడు రూపాయల ముప్పై రెండు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ ఖర్చు మరియు ఛార్జీలు
సెక్యూర్డ్ అస్తుల రిజర్వు ధర మరియు బయానా దిగువ వివరించబడినవి.

ఐటమ్ నెం. 1

స్థిరాస్తి వివరములు	రిజర్వుధర / ధరావత్తు / బిడ్ పెంపుదల
ఫ్లాట్ నెం.1 : (ఎ) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/33P, 94/34P, 94/36P, 94/37P & 94/38P, దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ఫ్లాట్ నెం. 533 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : సెక్యూర్డ్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సర్వీసెస్ కంపెనీకు చెందిన ఖాళీ స్థలం, పడమర : ఫ్లాట్ నెం.534, ఉత్తరం : లే అవుట్ రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నెం. 542.	**రిజర్వుధర : రూ॥ 2,30,000/-** (అక్షరములా రెండు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 23,000/-** (అక్షరములా ఇరవై మూడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 2,500/-** (అక్షరములా రెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)
ఫ్లాట్ నెం.2 : (బి) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/33P, 94/34P, 94/36P, 94/37P & 94/38P, దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ఫ్లాట్ నెం. 534 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ఫ్లాట్ నెం. 533, పడమర : ఫ్లాట్ నెం.535, ఉత్తరం : లే అవుట్ రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నెం. 541.	**రిజర్వుధర : రూ॥ 2,30,000/-** (అక్షరములా రెండు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 23,000/-** (అక్షరములా ఇరవై మూడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 2,500/-** (అక్షరములా రెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)
ఫ్లాట్ నెం.3 : (ఇ) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/33P, 94/34P, 94/36P, 94/37P & 94/38P, దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ఫ్లాట్ నెం. 538 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ఫ్లాట్ నెం. 539, పడమర : లే అవుట్ రోడ్డు, ఉత్తరం : ఫ్లాట్ నెం. 537, దక్షిణం : లే అవుట్ రోడ్డు.	**రిజర్వుధర : రూ॥ 2,30,000/-** (అక్షరములా రెండు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 23,000/-** (అక్షరములా ఇరవై మూడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 2,500/-** (అక్షరములా రెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)
ఫ్లాట్ నెం.4 : (హెచ్) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/33P, 94/34P, 94/36P, 94/37P & 94/38P, దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ఫ్లాట్ నెం. 541 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ఫ్లాట్ నెం. 542, పడమర : ఫ్లాట్ నెం. 540, ఉత్తరం : ఫ్లాట్ నెం. 534, దక్షిణం : లే అవుట్ రోడ్డు.	**రిజర్వుధర : రూ॥ 2,30,000/-** (అక్షరములా రెండు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 23,000/-** (అక్షరములా ఇరవై మూడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 2,500/-** (అక్షరములా రెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)

(అస్తి నెం. 1 నుండి 11 వరకు ఉన్న ఆస్తి వివరాలు క్రయదస్తావేజు నెం. 2244/2017, తేది.08-09-2017 ప్రకారం ఉన్నది)

ఐటమ్ నెం. 2

స్థిరాస్తి వివరములు	రిజర్వుధర / ధరావత్తు / బిడ్ పెంపుదల
ఫ్లాట్ నెం.5 : (ఎ) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ఫ్లాట్ నెం. 543 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : సెక్యూర్డ్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సర్వీసెస్ కంపెనీకు చెందిన ఖాళీ స్థలం, పడమర : ఫ్లాట్ నెం. 544, ఉత్తరం : లే అవుట్ రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నెం. 556.	**రిజర్వుధర : రూ॥ 2,30,000/-** (అక్షరములా రెండు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 23,000/-** (అక్షరములా ఇరవై మూడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 2,500/-** (అక్షరములా రెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)
ఫ్లాట్ నెం.6 : (బి) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ఫ్లాట్ నెం. 544 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ఫ్లాట్ నెం. 543 పడమర : ఫ్లాట్ నెం. 545, ఉత్తరం : లే అవుట్ రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నెం. 555.	**రిజర్వుధర : రూ॥ 2,30,000/-** (అక్షరములా రెండు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 23,000/-** (అక్షరములా ఇరవై మూడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 2,500/-** (అక్షరములా రెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)
ఫ్లాట్ నెం.7 : (సి) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ఫ్లాట్ నెం. 545 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ఫ్లాట్ నెం. 544, పడమర : ఫ్లాట్ నెం. 546, ఉత్తరం : లే అవుట్ రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నెం. 554.	**రిజర్వుధర : రూ॥ 2,30,000/-** (అక్షరములా రెండు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 23,000/-** (అక్షరములా ఇరవై మూడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 2,500/-** (అక్షరములా రెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)
ఫ్లాట్ నెం.8 : (డి) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ఫ్లాట్ నెం. 553 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ఫ్లాట్ నెం. 554, పడమర : ఫ్లాట్ నెం. 552, ఉత్తరం : ఫ్లాట్ నెం. 546, దక్షిణం : లే అవుట్ రోడ్డు.	**రిజర్వుధర : రూ॥ 2,30,000/-** (అక్షరములా రెండు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 23,000/-** (అక్షరములా ఇరవై మూడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 2,500/-** (అక్షరములా రెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)
ఫ్లాట్ నెం.9 : (ఇ) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ఫ్లాట్ నెం. 554 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ఫ్లాట్ నెం. 555, పడమర : ఫ్లాట్ నెం. 553, ఉత్తరం : ఫ్లాట్ నెం. 545, దక్షిణం : లే అవుట్ రోడ్డు.	**రిజర్వుధర : రూ॥ 2,30,000/-** (అక్షరములా రెండు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 23,000/-** (అక్షరములా ఇరవై మూడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 2,500/-** (అక్షరములా రెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)
ఫ్లాట్ నెం.10 : (ఎఫ్) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ఫ్లాట్ నెం. 555 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ఫ్లాట్ నెం. 556, పడమర : ఫ్లాట్ నెం. 554, ఉత్తరం : ఫ్లాట్ నెం. 544, దక్షిణం : లే అవుట్ రోడ్డు.	**రిజర్వుధర : రూ॥ 2,30,000/-** (అక్షరములా రెండు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 23,000/-** (అక్షరములా ఇరవై మూడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 2,500/-** (అక్షరములా రెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)
ఫ్లాట్ నెం.11 : (జి) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ఫ్లాట్ నెం. 559 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ఫ్లాట్ నెం. 558, పడమర : ఫ్లాట్ నెం. 560, ఉత్తరం : లే అవుట్ రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నెం. 570.	**రిజర్వుధర : రూ॥ 2,30,000/-** (అక్షరములా రెండు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 23,000/-** (అక్షరములా ఇరవై మూడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 2,500/-** (అక్షరములా రెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)
ఫ్లాట్ నెం.12 : (హెచ్) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ఫ్లాట్ నెం. 560 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ఫ్లాట్ నెం. 559, పడమర : ఫ్లాట్ నెం. 561, ఉత్తరం : లే అవుట్‌రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నెం. 569.	**రిజర్వుధర : రూ॥ 2,30,000/-** (అక్షరములా రెండు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 23,000/-** (అక్షరములా ఇరవై మూడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 2,500/-** (అక్షరములా రెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)
ఫ్లాట్ నెం.13 : (ఐ) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ఫ్లాట్ నెం. 571 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : ఫ్లాట్ నెం. 572, పడమర : ఫ్లాట్ నెం. 570, ఉత్తరం : ఫ్లాట్ నెం. 558, దక్షిణం : లేఅవుట్‌రోడ్డు.	**రిజర్వుధర : రూ॥ 2,30,000/-** (అక్షరములా రెండు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 23,000/-** (అక్షరములా ఇరవై మూడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 2,500/-** (అక్షరములా రెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)
ఫ్లాట్ నెం.14 : (జె) విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామం, తాజ్‌బాబానగర్, 94/34P, 94/38P, 94/39P & 94/40P దగ్గర డోర్ నెం. 114-15/ఎ లో ఫ్లాట్ నెం. 572 కలిగిన 111.11 చ॥గ॥ల స్థలం **హద్దులు** : తూర్పు : సెక్యూర్డ్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సర్వీసెస్ కంపెనీకు చెందిన ఖాళీ స్థలం, పడమర : ఫ్లాట్ నెం. 571, ఉత్తరం : ఫ్లాట్ నెం. 557, దక్షిణం : లే అవుట్‌రోడ్డు.	**రిజర్వుధర : రూ॥ 2,30,000/-** (అక్షరములా రెండు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) **ధరావత్తు : రూ॥ 23,000/-** (అక్షరములా ఇరవై మూడు వేల రూపాయలు మాత్రమే) **బిడ్ పెంపుదల : 2,500/-** (అక్షరములా రెండు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే)

(అస్తి నెం. 12 నుండి 21 వరకు ఉన్న ఆస్తి వివరాలు క్రయదస్తావేజు నెం. 2245/2017, తేది.08-09-2017 ప్రకారం ఉన్నది)
వేలం సమయం : మ॥ 12గం॥ల నుండి సా॥ 5గం॥ల వరకు సంప్రదించవలసిన బ్రాంచి అధికారి ఫోన్ నెం. : 8919518082

(3) ఋణగ్రహీత పేరు : 1) మెసర్స్ ఆర్.జి.ఫుడ్ ఇండస్ట్రీస్, ప్రొ॥ శ్రీ కోరాడ రామ గోపాల్, ఆఫీస్ అడ్రస్ : 47-14-1/26, షాపు నం.5, 305, మూడవ అంతస్తు, సాయి షాపింగ్ సెంటర్, ఆర్‌టిసి క్రాస్ రోడ్స్, ద్వారకానగర్, విశాఖపట్నం-530016 (2) మెసర్స్ ఆర్.జి.ఫుడ్ ఇండస్ట్రీస్, ప్రొ॥ శ్రీ కోరాడ రామ గోపాల్, యూనిట్ అడ్రస్ : డోర్ నెం. 8-46-2 (1), ఎమ్ఐజి-100, ఓల్డ్ సిబిఐ ఆఫీస్ డౌన్, మొదటి అంతస్తు, 1వ లేన్, విద్యానగర్, చినవాల్తేర్, విశాఖపట్నం-530017. (3) శ్రీ కోరాడ రామగోపాల్, తండ్రి కోరాడ రామారావు, డి.నెం. 8-52-2, ఓల్డ్ సిబిఐ ఆఫీస్ డౌన్, వాల్తేర్, విశాఖపట్నం-530017, (4) శ్రీమతి కోరాడ దీపమణి, భర్త శ్రీ కోరాడ కె.వి.వి.యస్.యస్. రామగోపాల్, డి.నెం. 8-52-2, ఓల్డ్ సిబిఐ ఆఫీస్ డౌన్, వాల్తేర్, విశాఖపట్నం-530017 (హామీదారు) (5) శ్రీమతి కోరాడ సత్యవేణి అచ్చమాంబ, భర్త కోరాడ రామారావు, డి.నెం. 8-52-2, ఓల్డ్ సిబిఐ ఆఫీస్ డౌన్, వాల్తేర్, విశాఖపట్నం-530017 (హామీదారు) (6) శ్రీమతి కోరాడ వెంకట రోజా రమణి, అలియాస్ రెడ్డి రోజా రమణి, భర్త ఆర్.యు.నరసింహం, డోర్ నెం. 1-9-10, ఎమ్.వి.పి. కాలనీ, విశాఖపట్నం-530017 (హామీదారు) (7) శ్రీమతి కోరాడ వెంకట రోజారమణి అలియాస్ రెడ్డి రోజా రమణి, ఫ్లాట్ నెం. 403, నాల్గవ అంతస్తు, హై రెసిడెన్సి, స్నేహ హాస్పిటల్ ప్రక్కన, లక్డీకాపూల్ రైల్వే స్టేషన్ దగ్గర, లక్డీకాపూల్, హైదరాబాద్, తెలంగాణ (హామీదారు)

తేది.31-12-2023 నాటికి చెల్లించ వలసిన బకాయి రూ॥ 1,76,27,911/- (అక్షరములా ఒక కోటి డెబ్బై ఆరు లక్షల ఇరవై ఏడు వేల తొమ్మిది వందల పదకొండు రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ ఖర్చు మరియు ఛార్జీలు

స్థిరాస్తి వివరములు : విజయనగరం జిల్లా, విజయనగరం సబ్ రిజిస్ట్రేషన్, పద్మనాభం మండలం, నేరేళ్ళవలస గ్రామ పంచాయితీ, నేరేళ్ళవలస మధుర విజయానందపురం గ్రామం, ఎస్ నెం.22 పార్టు, ఫ్లాట్ నెం. 41, 42, 44 మరియు 45 కలిగిన 572.99 చ॥గ॥లు లేదా 479.014 చ॥మీ॥ల సమాన తనఖా ఖాళీ స్థలం శ్రీమతి కోరాడ దీపమణి గారికి చెందినది. (రిజిష్టర్డు క్రయదస్తావేజు నెం. 4880/2005, తేది. 08-06-2005). **హద్దులు : ఫ్లాట్ నెం.41 : 196 చ॥గ॥లు లేదా 163.856 చ॥మీ॥ల హద్దులతో** : తూర్పు : ఫ్లాట్ నెం.42 యొక్క భూమి, దక్షిణం : గెడ్డ, పడమర : ఫ్లాట్ నెం.38 యొక్క భూమి, ఉత్తరం : లే అవుట్ రోడ్. **ఫ్లాట్ నెం.42 : 163.33 చ॥గ॥లు లేదా 136.543 చ॥మీ॥ల హద్దులతో** : తూర్పు : ఫ్లాట్ నెం.45 యొక్క భూమి, దక్షిణం : గెడ్డ, పడమర : ఫ్లాట్ నెం.41 యొక్క భూమి, ఉత్తరం : లే అవుట్ రోడ్. **ఫ్లాట్ నెం.44 : 94.44 చ॥గ॥లు లేదా 78.955 చ॥మీ॥ల హద్దులతో** : తూర్పు : రాజుగారి తోట, దక్షిణం : లే అవుట్ రోడ్, పడమర : ఫ్లాట్ నెం.43 యొక్క భూమి, ఉత్తరం : రాజుగారి తోట. **ఫ్లాట్ నెం.45 : 119.22 చ॥గ॥లు లేదా 99.66 చ॥మీ॥ల హద్దులతో** : తూర్పు : రాజుగారి తోట, దక్షిణం : గెడ్డ, పడమర : ఫ్లాట్ నెం.42 యొక్క భూమి, ఉత్తరం : లే అవుట్ రోడ్.

రిజర్వుధర : రూ॥ 39,00,000/- (అక్షరములా ముప్పై తొమ్మిది లక్షల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ॥ 3,90,000/- (అక్షరములా మూడు లక్షల తొంబై వేల రూపాయలు మాత్రమే)
బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 50,000/- (అక్షరములా యాభై వేల రూపాయలు మాత్రమే)
వేలం సమయం : మ॥ 12గం॥ల నుండి సా॥ 5గం॥ల వరకు సంప్రదించవలసిన బ్రాంచి అధికారి ఫోన్ నెం. : 7979920517

(4) ఋణగ్రహీత పేరు : 1) మెసర్స్ ఆర్.జి.వాటర్ ఇండస్ట్రీస్, ప్రొప్రైటర్ : శ్రీమతి కోరాడ దీపమణి, ఆఫీస్ అడ్రస్ : షాపు నం.311, 305, మూడవ అంతస్తు, సాయి షాపింగ్ సెంటర్, ఆర్‌టిసి క్రాస్ రోడ్స్, ద్వారకానగర్, విశాఖపట్నం-530016. (2) మెసర్స్ ఆర్.జి.వాటర్ ఇండస్ట్రీస్, ప్రొప్రైటర్ : శ్రీమతి కోరాడ దీపమణి, యూనిట్ నెం. 17/1, చెరుకుపల్లి గ్రామం, అవంతి ఇంజినీరింగ్ కాలేజ్ వెనుక, భోగాపురం మండలం, విజయనగరం జిల్లా-535216. (3) శ్రీమతి కోరాడ దీపమణి, భర్త శ్రీ కోరాడ రామగోపాల్, డి.నెం. 8-52-2, ఓల్డ్ సిబిఐ ఆఫీస్ డౌన్, చినవాల్తేర్, విశాఖపట్నం-530017. (4) శ్రీ కోరాడ రామగోపాల్, తండ్రి కోరాడ రామారావు, డి.నెం. 8-52-2, ఓల్డ్ సిబిఐ ఆఫీస్ డౌన్, చినవాల్తేర్, విశాఖపట్నం-530017 (హామీదారులు)

తేది.31-12-2023 నాటికి చెల్లించ వలసిన బకాయి రూ॥ 1,43,82,240/- (అక్షరములా ఒక కోటి నలభై మూడు లక్షల ఎనభై రెండు వేల రెండు వందల నలభై రూపాయలు మాత్రమే) తదుపరి వడ్డీ ఖర్చు మరియు ఛార్జీలు

స్థిరాస్తి వివరములు : ఆస్తి వివరములు 1 : విజయనగరం జిల్లా, భోగాపురం సబ్ రిజిస్ట్రార్, భోగాపురం మండలం, చెరుకుపల్లి గ్రామం మరియు పంచాయితీ, ఎస్ నం. 17/1 లో 462 చ॥గ॥ల విస్తీర్ణంలో ఫ్యాక్టరీ భవనం మరియు ఏ.సి.షీట్ రూఫ్డ్ షెడ్ మరియు గ్రౌండ్ +1వ అంతస్తులో 2032 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఆర్‌సిసి వాటర్ ప్లాంట్ భవనం శ్రీమతి కోరాడ దీపమణి గారికి చెందినది. (రిజిష్టర్డు క్రయదస్తావేజు నెం. 1951/2014, తేది. 9-5-2014 మరియు రెక్టిఫికేషన్ క్రయదస్తావేజు నెం. 4372/2014, తేది. 22-8-2014) హద్దులు : తూర్పు : బోర నరసింహములు గారికి చెందిన జిరాయితీ భూమి, దక్షిణం : శ్రీ బోర సూర్యనారాయణరెడ్డి గారికి చెందిన ఖాళీ స్థలం, పడమర : రోడ్డు మరియు బోర సూర్యనారాయణరెడ్డి గారికి చెందిన ఖాళీ స్థలం, ఉత్తరం : పంట కాలువ,

రిజర్వుధర : రూ॥ 53,10,000/-(అక్షరములా యాభై మూడు లక్షల పదివేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ॥ 5,31,000/-(అక్షరములా ఐదు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే)
బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 1,00,000 (అక్షరములా ఒక లక్ష రూపాయలు మాత్రమే)

అస్తి వివరములు 2 : విజయనగరం జిల్లా మరియు ఎస్ఆర్ఓ,పద్మనాభం మండలం, నేరేళ్ళవలస గ్రామ పంచాయితీ, నేరేళ్ళవలస మధుర విజయానందపురం గ్రామం, సర్వే నెం.22 పార్టు, ఫ్లాట్ నెంబర్లు 32,35 & 36 పట్టా నెం.75బి, దగ్గర డోర్ నెం. 3-158లో 924 చ॥గ॥లు లేదా 765.581 చ॥మీ॥ల సమాన తనఖా అస్తి శ్రీమతి కోరాడ దీపమణి గారికి చెందినది. (క్రయదస్తావేజు నెం. 6021/2006, తేది. 27-7-2006 ఎస్ఆర్ఓ విజయనగరం) హద్దులు : తూర్పు : ఫ్లాట్ నెం.39 యొక్క ఖాళీ భూమి, దక్షిణం : లే అవుట్ రోడ్, పడమర : పద్మనాభం నుండి విజయనగరం రోడ్, ఉత్తరం : ఫ్లాట్ నెం. 29, 30 & 31 యొక్క ఖాళీ భూమి.

రిజర్వుధర : రూ॥ 63,00,000/-(అక్షరములా అరవై మూడు లక్షల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ॥ 6,30,000/-(అక్షరములా ఆరు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే)
బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 1,00,000 (అక్షరములా ఒక లక్ష రూపాయలు మాత్రమే)
వేలం సమయం : మ॥ 12గం॥ల నుండి సా॥ 5గం॥ల వరకు సంప్రదించవలసిన బ్రాంచి అధికారి ఫోన్ నెం. : 7979920517

(5) ఋణగ్రహీత పేరు : 1) మెసర్స్ రామ్‌దీప్ ఎంటర్ ప్రైజెస్, డోర్ నెం. 47-14-1/26, షాపు నెం. 305, మూడవ అంతస్తు, సాయి షాపింగ్ సెంటర్, ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ ద్వారకానగర్, విశాఖపట్నం-530016. (2) శ్రీమతి కోరాడ దీపమణి, భర్త కోరాడ వి.వి.యస్.యస్.రామగోపాల్, డి.నెం. 8-52-2, ఓల్డ్ సిబిఐ ఆఫీస్ డౌన్, చినవాల్తేర్, విశాఖపట్నం-530017. (3) శ్రీ కోరాడ వి.వి.యస్.యస్. రామగోపాల్, తండ్రి లేటు కె.రామారావు, డి.నెం. 8-52-2, ఓల్డ్ సిబిఐ ఆఫీస్ డౌన్, చినవాల్తేర్, విశాఖపట్నం-530017.

తేది.31-01-2024 నాటికి చెల్లించ వలసిన బకాయి రూ॥ 1,14,81,394.97/-(అక్షరములా ఒక కోటి పద్నాలుగు లక్షల ఎనభై ఒక్క వేల మూడు వందల తొంబై నాలుగు రూపాయల తొంబై ఏడు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ ఖర్చు మరియు ఛార్జీలు

స్థిరాస్తి వివరములు : విజయనగరం జిల్లా, విజయనగరం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, విజయనగరం రిజిస్ట్రేషన్ సబ్‌డిస్ట్రిక్ట్, విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, తోటపాలెం, సిద్ధార్థనగర్, ఎస్ నెం. 87/14, దగ్గర డోర్ నెం. 8-30-12 వద్ద 0.24 సెంట్లు లేదా 1161.60 చ॥గ॥ల ఖాళీ భూమి (వ్యవసాయేతర భూమిగా మార్చబడినది). శ్రీమతి కోరాడ దీపమణి గారికి చెందినది (రిజిష్టర్డు గిఫ్ట్ డీడ్ నెం. 5636/2018, తేది. 20-8-2018 ఎస్ఆర్ఓ, విజయనగరం) హద్దులు : తూర్పు : నడిపిల్లి అరుణకుమారి, లెంకా అచ్చమాంబ, మీసాల గీత, కోరాడ దీపమణి గారికి మరియు పెనుమజ్జి విజయ ఈశ్వర సత్యవెంకట లక్ష్మి @ విజయలక్ష్మి మరియు ఇతరులకు చెందిన స్థలం, దక్షిణం : నడిపిల్లి అరుణకుమారి, లెంకా అచ్చమాంబ, మీసాల గీత, కోరాడ దీపమణి మరియు పెనుమజ్జి విజయ ఈశ్వర సత్యవెంకట లక్ష్మి @ విజయలక్ష్మి చెందిన ఉమ్మడి స్థలం, పడమర : ఈ ఆస్తి మరియు మీసాల గీత గారికి చెందిన ఆస్తి మధ్యన 12 అ॥ల జాయింట్ ఉమ్మడి రాస్తా, ఉత్తరం : గొగుడు మఠం ఖాళీ స్థలం.

రిజర్వుధర : రూ॥ 2,17,00,000/- (అక్షరములా రెండు కోట్ల పదిహేడు లక్షల రూపాయలు మాత్రమే)
ధరావత్తు : రూ॥ 21,70,000/- (అక్షరములా ఇరవై ఒక్క లక్షల డెబ్బై వేల రూపాయలు మాత్రమే)
బిడ్ ఇంక్రిమెంట్ : రూ॥ 2,50,000/- (అక్షరములా రెండు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే)
వేలం సమయం : మ॥ 12గం॥ల నుండి సా॥ 5గం॥ల వరకు సంప్రదించవలసిన బ్రాంచి అధికారి ఫోన్ నెం. : 7979920517

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ : www.mstcecommerce.com
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం నియమ నిబంధనలు బ్యాంకు వారి వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1) రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత /లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) /రూల్ 9(1)/ రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది.: 07-03-2024 — అధీకృత అధికారి & ఛీఫ్ మేనేజర్
ప్రదేశం : విశాఖపట్నం — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి